# క్రైమ్ మిర్రర్

15 ANNIVERSARY

Voice of Anti Corruption

హైదరాబాద్
21-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 19

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## తిరుమల కిటకిట

### సర్వదర్శనానికి 15 గంటలు

తిరుమల: వేసవి రద్దీతో తిరుమల కిటకిటలాడుతోంది. వారాంతం కూడా తోడవడంతో శని, ఆదివారాల్లో భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్2లోని 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలోని తొమ్మిది షెడ్లూ సర్వదర్శన భక్తులతో నిండిపోయి, క్యూలైన్ కృష్ణతేజ మీదుగా రింగురోడ్డులో శిలాతోరణం వరకు వ్యాపించింది. మధ్యాహ్నం 4 గంటల తర్వాత కొంత తగ్గి ఏటీసీ సర్కిల్ వరకు వచ్చింది. వీరి దర్శనానికి 15 గంటల సమయం పడుతోంది. ఇక స్లాటెడ్ టోకెన్లు, టికెట్లు కలిగిన భక్తులకు కూడా మూడు గంటల సమయం పడుతోంది. మరోవైపు శ్రీవారి ఆలయ ప్రాంతంతో పాటు మాడవీధులు, లడ్డూ కేంద్రం, అఖిలాండం, అన్నప్రసాద భవనం, సీఆర్వో, లేపాక్షి, ఎంబీసీ వంటి ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయి కనిపిస్తున్నాయి. టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆదివారం నారాయణగిరి షెడ్లను తనిఖీ చేశారు. రాత్రి సర్వదర్శన క్యూలైన్లను పరిశీలించారు. శ్రీవారి దర్శన టోకెన్లు, టికెట్లు కలిగిన భక్తులు నిర్దేశిత సమయంలోనే దర్శన క్యూలైన్‌లోకి ప్రవేశించాలని వెంకయ్య చౌదరి ఈసందర్భంగా కోరారు.





## హైదరాబాద్‌లో ఎకో టౌన్!

**కిటాక్యుషు-హైదరాబాద్ మధ్య సిస్టర్ సిటీ ఒప్పందంపై చర్చ**

**వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్, పర్యావరణ పునరుద్ధరణలో సహకారం.. సర్క్యులర్ ఎకానమీ కార్యకలాపాల్లో కూడా..**

**జపాన్ కంపెనీలతో సీఎం రేవంత్ బృందం ఎల్‌ఓఐ ఒప్పందం**

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ఎకో టౌన్ ఏర్పాటు, అలాగే సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్, పర్యావరణ పునరుద్ధరణ వంటి రంగాల్లో సహకారం కోసం ప్రముఖ జపనీస్ ఎకో టౌన్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్‌ఓఐ) రూపంలో ప్రాథమిక ఒప్పందం కుదుర్చుకుంది. ఈఎక్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పీ9 ఎల్ఎల్‌సీ, నిప్పన్ స్టీల్ ఇంజనీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమిటా హెూల్డింగ్స్ వంటి కంపెనీలు వీటిల్లో ఉన్నాయి. సీఎం ఎ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జపాన్ పర్యటనకు వెళ్లిన తెలంగాణ రైజింగ్ బృందం ఆదివారం అక్కడి కిటాక్యుషు నగరాన్ని సందర్శించి ఈ మేరకు పలు కీలక ఒప్పందాలు చేసుకుంది. హైదరాబాద్, కిటాక్యుషు నగరాల మధ్య బలమైన బంధానికి ఈ ఒప్పందాలు నిదర్శనమని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. రెండు నగరాల మధ్య పరస్పర సహకారం కోసం మేయర్ కజుషియా టేకుచి ఆలోచన మేరకు 'సిస్టర్ సిటీ'ఒప్పందం చేసే అంశాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. సత్వర అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, పర్యావరణ పరిరక్షణ పట్ల తామే నిబద్ధతతో పనిచేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో ఎకో టౌన్ ఏర్పాటుకు కలిసి పనిచేయనుండడంపై ఆనందం వ్యక్తం చేశారు.

- మిగతా 2వ పేజీలో

## 2047నాటికి ప్రపంచంలోనే శక్తిమంతంగా ఉండాలి



- రాష్ట్రాన్ని ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా నిలపాలి
- నాటి 'జన్మభూమి'తో సమాజంలో ఎంతో మార్పు
- నేటి పీ-4తో స్వర్ణ కుటుంబాలుగా మార్చే యత్నం
- స్వర్ణాంధ్ర-2047 విజన్ అందరి ఆకాంక్షల సమాహారం
- ప్రజల భవిష్యత్ కలల సాకారానికి నిరంతరం కష్టపడతానని మాటిస్తున్నా
- జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన అందరికీ సీఎం చంద్రబాబు ధన్యవాదాలు

అమరావతి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం.. తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన 'ఎక్స్'లో ధన్యవాదాలు తెలియజేశారు. '75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో నాకు ఎప్పుడూ తోడునీడగా ఉండి, ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి సీఎంగా అవకాశం కల్పించిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. తెలుగు సమాజం పురోగతి కోసం అలుపు లేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మాటిస్తున్నాను' అని ప్రజలకు హామీ ఇచ్చారు.

- మిగతా 2వ పేజీలో



## 500 రోజులైనా.. హామీల అమలేది?

- పెద్దోళ్ల ఆస్తులను కాపాడేందుకే హైడ్రా
- డబ్బులు లూటీ చేసేందుకే మూసీ ప్రాజెక్టు
- కొత్త రేషన్‌కార్డు రాలే..ఒక్క ఇల్లు కట్టలే
- నాడు అవార్డులు..నేడు అవమానాలు
- ప్రజలు మళ్లీ కేసీఆర్‌నే కోరుకుంటున్నరు
- కేసీఆర్ ఆనవాళ్లు చెరపడం అసాధ్యం
- గులాబీ జెండానే తెలంగాణకు అండ
- రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయం
- బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం తథ్యం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

హైదరాబాద్,: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 500 రోజులైనా 420 హామీలు అమలు చేయలేదని, నమ్మి ఓటేసి అధికారమిచ్చిన ప్రజలను అరిగోసపెడుతున్నదని, ఇటు హైడ్రా కూల్చివేతలు, అటు మూసీ ముసుగులో అరాచకాలకు తెరలేపి అన్ని రంగాలను కుదేలు చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. రేవంత్‌రెడ్డి గద్దెనెక్కినప్పటి నుంచి అన్నీ నెగెటివ్‌గా ఆలోచిస్తూ, పిచ్చి పనులు చేస్తూ కేసీఆర్ ఆనవాళ్లను చెరిపివేసే కుట్రలు చేస్తున్నారని

- మిగతా 2వ పేజీలో

## వక్ఫ్ సవరణతో పేద ముస్లింలకు న్యాయం



**చట్టానికి వ్యతిరేకంగా బడా చోర్‌ల సభ**

**ఆ సభకు అంతా సమకూర్చింది రేవంత్**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**

పెద్దపల్లి: పేద ముస్లింలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే కేంద్రం వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదివారం పెద్దపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. పేద ముస్లింలను దోచుకున్న




## డొనాల్డ్ ట్రంప్‌పై ప్రజాగ్రహం

**ఆయన నిర్ణయాలు, విధానాలను వ్యతిరేకిస్తున్న అమెరికన్లు**

**అమెరికాను నాశనం చేయొద్దని డిమాండ్**

**దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు**

**ట్రంప్ రాచరిక పోకడలు ప్రదర్శిస్తున్నారని జనం మండిపాటు**

వాషింగ్టన్: అమెరికాను మరోసారి గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా నిరసనలు ఊపందుకుంటున్నాయి. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న విధానాలు అమెరికన్లకు ఎంతమాత్రం నచ్చడం లేదు. ట్రంప్ తీరును మెజార్టీ జనం తప్పుపడుతున్నారు. అమెరికాను

## విశ్రాంత డీజీపీ దారుణ హత్య

**ముఖంపై కారం కొట్టి.. కత్తితో దాడి**

**ఓంప్రకాశ్‌ని చంపేశానంటూ మరో**

**ఐపీఎస్ భార్యకు ఫోన్ చేసిన వైనం**

**హత్యలో కుమార్తెకూ భాగస్వామ్యం**




బెంగళూరు: కర్ణాటక మాజీ డీజీపీ ఓంప్రకాశ్(68) దారుణ హత్యకు గురయ్యారు. బెంగళూరు నగరం హెచ్ఎస్ఆర్ లే అవుట్‌లోని ఆయన నివాసంలోనే ఈ దారుణం జరిగింది. భార్య పల్లవి, కుమార్తె కృతి ఆయనను ముఖంపై కారం చల్లి కత్తితో పొడిచి చంపేసినట్టు తెలుస్తోంది. అనంతరం పల్లవి మరో ఐపీఎస్ అధికారి భార్యకు వీడియోకాల్ చేసి, రాక్షసుడిని చంపేశానంటూ మృతదేహాన్ని చూపించినట్టు సమాచారం. ఆస్తి తగాదాలే హత్యకు కారణంగా తెలుస్తోంది. పల్లవి ఆదివారం సాయంత్రం ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వగా హెచ్ఎస్ఆర్




# 500 రోజులైనా.. హామీల అమలేది?

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. ఫార్మాసిటీ రద్దు పేరిట నాటకాలాడుతూ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, స్కిల్‌సిటీ ముసుగులో భూ దోపిడీకి తెరలేపారని విమర్శించారు. కేవలం తనకు భూములున్నాయనే కారణంతో టెండర్లు పూర్తయిన శేరిలింగంపల్లి మైండ్ స్పేస్ పార్కు మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మెట్రో రైలును రద్దుచేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ నేత శ్రీరామ్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సబిత, రాజేంద్రనగర్ పార్టీ ఇన్‌చార్జి పటోళ్ల కార్తీక్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ మంచిపనులు చేసిన మహానేతల ఆనవాళ్లను ఎవరూ చెరిపేయలేరని స్పష్టంచేశారు. రాజశేఖర్‌రెడ్డి అంటే ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్, చంద్రబాబు పేరు చెప్తే ఐటీ గుర్తుకొస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అన్నదాతలకు రైతుబంధు, రైతుబీమా ఇంటింటికీ మంచినీళ్లు, వాడవాడలా ప్రకృతి వనాలు, 24 గంటల కరెంట్, బాలింతలకు కిట్లు లాంటి పథకాల పేర్లు వింటే కేసీఆర్ గుర్తుకువస్తారని తెలిపారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, మంచిపనులు చేసిన వాళ్లను ప్రజలు నాలుగు కాలాలపాటు గుర్తుంచుకుంటారని స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ ఆనవాళ్లను తుడిపేస్తానన్న భ్రమలో సీఎం రేవంత్‌రెడ్డి రాజుల కాలం మాదిరిగా అనాగరిక చర్యలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

### రింగు రోడ్డు లోపల గులాబీ ప్రభంజనమే

'రెండు వేల పింఛన్‌ను 4 వేలు.. రూ.10 వేల రైతుబంధును రూ.15 వేలు, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, ఆడబిడ్డలకు ప్రతినెలా రూ.2,500 ఇస్తామంటే నమ్మి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారు. కానీ రింగురోడ్డు లోపలవాళ్లేవరూ కాంగ్రెసోళ్ల మాటలను నమ్మలేదు. అందుకే వాళ్లకు ఒక్కసీటు కూడా ఇవ్వలేదు. బీజేపీ కూడా అడ్డిమారి గుడ్డిదెబ్బలా ఒక్క సీటే గెలిచింది. బీఆర్‌ఎస్ మాత్రం ప్రభంజనం సృష్టించింది' అని గుర్తుచేశారు.

### ఢిల్లీ పెద్దలను తీసుకొచ్చి డిక్లరేషన్లు

'కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తమను ప్రజలు నమ్ముతలేరని ఢిల్లీ పెద్దలను తీసుకొచ్చి డిక్లరేషన్లు ఇప్పించిన్రు. ఖర్గేతో చేవెళ్లలో ఎస్సీ డిక్లరేషన్.. సిద్ధరామయ్యతో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్.. వరంగల్‌లో రాహుల్‌తో రైతు డిక్లరేషన్.. హైదరాబాద్‌లో ప్రియాంకతో యూత్ డిక్లరేషన్.. తుక్కుగూడలో సభపెట్టి సోనియాగాంధీతో మొత్తం మ్యానిఫెస్టో విడుదల చేయించిన్రు.. తమకు ఒక్క చాన్స్ ఇవ్వాలని ప్రాధేయ పడితే ప్రజలు ఓటేసింద్రు. ఇప్పుడేమైంది? తినే పళ్లెంల మన్ను పోసుకున్నట్టయింది' అని కేటీఆర్ వాపోయారు.

### పేదల ఇండ్లపైకే హైడ్రా

'కాంగ్రెస్ నాయకులు పేరుకు పెద్ద పెద్ద మాటలు చెప్తున్నరు.. ఆస్తులు కాపాడేందుకే హైడ్రా తెచ్చినమంటున్నరు.. కానీ ఎఫ్‌టీఎల్‌లో ఉన్న పొంగులేటి, చెరువు నట్టనడిమిన కట్టిన పట్నం మహేందర్‌రెడ్డి.. బఫర్‌జోన్‌లో ఉన్న రేవంత్‌రెడ్డి అన్న తిరుపతిరెడ్డి..చెరువు మీదున్న కేవీపీ రామచందర్‌రావు ఇండ్లను ముట్టుకోరు.. పేదోళ్ల ఇండ్లను మాత్రం రాత్రికిరాత్రే కూలగొడుతున్నరు' అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు. 'కొత్తరేషన్ కార్డులు ఎప్పుడిస్తరు? ఒక్క ఇందిరమ్మ ఇల్లయినా కట్టింద్రా అని ప్రశ్నిస్తే ఆహానా పెళ్లంట సినిమా తరహాలో అదిగో ఇదిగో అని ఊరిస్తున్నరు తప్ప వచ్చింది లేదు.. సచ్చిందిలేదు' అని కేటీఆర్ దెప్పిపొడిచారు. దరఖాస్తుల మీద దరఖాస్తులు తీసుకుంటూ, ప్రజలను భ్రమల్లో ముంచి పబ్బం గడుపుకొంటున్నరని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు అని చెప్పి అరపైసా కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పుడు అవమానాలుకేసీఆర్ పాలనలో అటు పల్లెలు, ఇటు పట్టణాల ప్రగతికి బాటలు వేశారని, ఊరూరా శ్మశానవాటికలు, డంప్‌యార్డులు, పల్లె ప్రకృతివనాలు, నర్సరీలు, పార్కులు నిర్మించారని కేటీఆర్ గుర్తుచేశారు. పట్టణాల్లో అండర్‌పాస్‌లు, హైవేలు, పెద్దపెద్ద రింగురోడ్లు వేశారని చెప్పారు. ఈ క్రమంలో దేశ జనాభాలో 3 శాతం ఉన్న తెలంగాణ 30 శాతం పంచాయతీ అవార్డులను గెలుచుకున్నదని తెలిపారు. నాడు అభివృద్ధి పనులు చేపట్టి అవార్డులు దక్కించుకకున్న సర్పంచులు ఇవ్వాళ కాంగ్రెస్ పాలనలో బిల్లులు రాక అవమానాలకు గురయ్యే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. బీఆర్‌ఎస్ ఓటమితో పార్టీ కంటే తెలంగాణ సమాజానికే ఎక్కువ నష్టం జరిగిందనేది అక్షర సత్యమని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన చారిత్రక అవసరం కనిపిస్తున్నదని చెప్పారు. గులాబీ జెండానే తమకు అండగా ఉంటుందనే విషయం తెలంగాణ ప్రజలకు అర్థమైందన్నారు.

# విశ్రాంత డీజీపీ దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)

లే అవుట్ పోలీసులు ఆయన ఇంటికి చేరుకొని రక్తపు మడుగులో ఉన్న మృతదేహాన్ని గుర్తించారు. భార్య, కుమార్తెను బయటకు రావాలని పోలీసులు కోరినా చాలా సమయంపాటు వారు పైఅంతస్తులోనే ఉండడం కూడా పలు అనుమానాలకు తావిస్తోంది. బిహార్ రాష్ట్రానికి చెందిన ఓంప్రకాశ్ 1981 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. తొలుత బళ్లారి జిల్లా హరపనహళ్లిలో ఏఎస్పీగా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో పనిచేసి 2015 నుంచి 2017 వరకు కర్ణాటక డీజీపీగా వ్యవహరించారు. రిటైర్మెంట్ తర్వాత బెంగళూరులోనే నివసిస్తున్నారు. భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరిగేవని ఇరుగు పొరుగువారు పోలీసులకు తెలిపినట్లు సమాచారం. భార్య, కుమార్తెను పోలీసులు విచారణ నిమిత్తం స్టేషన్‌కు తీసుకెళ్లారు. తన భర్త ఇంట్లో తుపాకీతో తిరుగుతున్నాడని, తనను చంపేస్తాడని భయంగా ఉందంటూ ఓంప్రకాశ్ భార్య పల్లవి మూడు రోజుల క్రితం ఐపీఎస్ ఫ్యామిలీ వాట్సాప్ గ్రూప్‌లో మెసేజ్ పెట్టారు. తనను, కుమార్తెను వేధిస్తున్నాడని, షూట్ చేస్తానంటూ హింసిస్తున్నాడని పేర్కొన్నారు. ఆయనపై సుమోటో కేసు నమోదు చేయాలని ఆ మెసేజ్‌లో ఆమె డిమాండ్ చేశారు.

# 2047నాటికి ప్రపంచంలోనే శక్తిమంతంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

స్వర్ణాంధ్ర-2047 విజన్ అందరి ఆకాంక్షల సమాహారమన్నారు. అందరి సహకారంతో ఆ కలను నిజం చేస్తానని తెలిపారు. 'ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు, అవకాశాలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే నా తపన, 'థింక్ గ్లోబల్లీ- యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా తీర్చిదిద్దుకుందాం. సమాజంలో అసమానతలు పోవాలి. పేద, ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజమే నా సంకల్పం. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన జన్మభూమి సమాజంలో ఎంతో మార్పు తెచ్చింది. ఈసారి తీసుకొచ్చిన పీ4 రాష్ట్రంలోని పేద కుటుంబాలను స్వర్ణ కుటుంబాలుగా చేయాలన్నది నా ప్రయత్నం. వ్యక్తి శ్రేయస్సే.. సమాజ శ్రేయస్సుగా నేను భావిస్తాను. జనం మన బలం. జనాభా సమర్థ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణం. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందు వరుసలో ఉన్నాం. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం.

# డొనాల్డ్ ట్రంప్‌పై ప్రజాగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

నాశనం చేయొద్దని కోరుతున్నారు. అమెరికాలో రాచరికం లేదు, ట్రంప్ రాజు కాదు అంటూ జనం గొంతెత్తి నినదిస్తుండడం గమనార్హం. ట్రంప్‌కు వ్యతిరేకంగా శనివారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరిగాయి. జనం వీధుల్లోకి వచ్చి అధ్యక్షుడికి వ్యతిరేకంగా గొంతు విప్పారు. ప్లకార్డులు ప్రదర్శించారు. వైట్‌హౌస్ ఎదుట, టెస్లా కార్యాలయాల వద్ద, నగరాల్లోని ప్రధాన సెంటర్లలో జనం పెద్ద ఎత్తున గుమికూడారు. ట్రంప్ వ్యవహార శైలిపై ఆగ్రహం వెళ్లగక్కారు. చాలాచోట్ల ర్యాలీలు జరిగా యి. ఈ నిరసన ఉద్యమం '50501'గా పేరు పొందింది. '50 నిరసనలు, 50 రాష్ట్రాలు, ఒక ఉద్యమం' అనేదే దీని అర్థం. సరిగ్గా 250 ఏళ్ల క్రితం అమె రికాలో ఇదే రోజు విప్లవ యుద్ధం ఆరంభమైంది.

### బ్రెగో గార్సియాను వెనక్కి రప్పించాలి

ప్రభుత్వ ఉద్యోగాల్లో కోతలు విధించడానికి, ప్రభుత్వ ఖర్చులు తగ్గించడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ(డోజ్) పేరిట ట్రంప్ ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థ పట్ల అమెరికన్లు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. శనివారం నాటి ప్రజాందోళనల్లో ఇది స్పష్టంగా కనిపించింది. ఎల్‌సాల్వెడార్ దేశానికి చెందిన బ్రెగో గార్సియా అనే వ్యక్తిని ప్రభుత్వం ఇటీవల బలవంతంగా స్వదేశానికి పంపించింది.

ఈ ఉదంతాన్ని అమెరికన్లు తప్పుపట్టారు. గార్సియాను తిరిగి అమెరికాకు రప్పించాలని డిమాండ్ చేశారు. ట్రంప్‌ను ఎల్‌సాల్వెడార్‌కు తరిమేయాలంటూ కొందరు తేల్చిచెప్పారు. ప్రజల నిరసనలు చాలావరకు శాంతియుతంగానే జరిగాయి. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగినట్లు తెలియరాలేదు. 'నో కింగ్స్' అని రాసి ఉన్న ప్లకార్డులు జనం ప్రదర్శించారు. ట్రంప్ రాచరిక పోకడలు ప్రదర్శిస్తున్నారంటూ పరోక్షంగా మండిపడ్డారు.

### ట్రంప్ పనితీరుకు 45 శాతం సానుకూలత

మొదటి త్రైమాసికంలో ట్రంప్ పనితీరు పట్ల ఇటీవల నిర్వహించిన గ్యాలప్ సర్వేలో 45 శాతం మంది సానుకూలత వ్యక్తం చేశారు. తొలిసారిగా ఆయన అధ్యక్షుడైనప్పుడు తొలి త్రైమాసికంలో ఆయన పనితీరుకు 41 శాతం మంది అనుకూలంగా ఓటేశారు. అంటే ఈసారి ప్రజాదరణ కొంత పెరిగినట్లు స్పష్టమవుతోంది. కానీ, 1952 నుంచి 2020 దాకా అధ్యక్షులుగా పనిచేసిన నేతల తొలి త్రైమాసికం పనితీరుకు సగటున 60 శాతం జనామోదం లభించింది. అంటే వారితో పోలిస్తే ట్రంప్ వెనుకబడే ఉన్నారు. ఆయన జనవరిలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పుడు అప్రూవల్ రేటింగ్ 47 శాతంగా ఉన్నట్లు ఒక సర్వేలో తేలింది. అది ఇప్పుడు 43 శాతానికి పడిపోయింది.

# హైదరాబాద్‌లో ఎకో టౌన్!

(మొదటి పేజీ తరువాయి)

నగరాలు, సమాజాల మధ్య వారధి కోసం.. 'రెండు నగరాలు, సమాజాల మధ్య వారధి నిర్మించడానికి మనం చేతులు కలిపాం. ఇది భవిష్యత్తు తరాలకు ప్రయోజనకరం. స్వచ్ఛత, పచ్చదనం, సుస్థిరత, సర్క్యులర్ ఎకనామీ మన ఉమ్మడి లక్ష్యాలు. చిత్తశుద్ధితో చేసే ఆవిష్కరణలతో ఏం సాధించగలమో మీ పర్యావరణహిత నగరం చూస్తే అర్థం అవుతోంది. హైదరాబాద్ నగరంలో సున్నా స్థాయి కర్బన ఉద్గారాల (నెట్ జీరో)తో ఫ్యూచర్ సిటీని ఇదే తరహాలో నిర్మించాలని కోరుకుంటున్నా..'అని సీఎం తెలిపారు. గ్రీన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు సహకారం అందించాలని కోరారు. మెట్రో రైలు, ఫ్యూచర్ సిటీ, ఆర్‌ఆర్‌ఆర్, రేడియల్ రోడ్లు, మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు.

### విమాన సేవలు ప్రారంభించాలి

హైదరాబాద్%-%కిటాక్యూషు నగరాల మధ్య నేరుగా విమాన సేవలను ప్రారంభించాలని అక్కడి మేయర్ చేసిన విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. జపనీస్ భాష పాఠశాలను హైదారాబద్‌లో స్థాపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. నైపుణ్యం కలిగిన యువతను తమకు అందించాలని, అక్కడి మేయర్ కోరడంతో సీఎం ఈ మేరకు సూచన చేశారు. మా వద్ద నైపుణ్యం కలిగిన వారు ఉన్నారు. వారికి జపనీస్ భాష నేర్పిస్తే మీ అవసరాలు తీరుతాయి..'అని చెప్పారు. రెండు పక్షాల మధ్య జరిగిన ఒప్పందాలను నిర్దిష్ట గడువుల్లోగా అమలు చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై నిరంతరం చర్చించాలని, సంప్రదింపులతో పురోగతి సాధించాలని నిర్ణయం తీసుకున్నారు.

కలిసి పనిచేస్తాం: కిటాక్యూషు మేయర్

రేవంత్ బృందం అంతకుముందు ఓసిన్%-%ఓసాకా ప్రాంతం నుంచి కిటాక్యూషు నగరానికి బుల్లెట్ ట్రైన్‌లో చేరుకుంది. చారిత్రాత్మక కోకుర క్యాజిల్ వద్ద నగర మేయర్ కజ్‌యా టేకుచి వారికి సాంప్రదాయ స్వాగతం పలికారు. సమురాయ్ ఖడ్గ వీరులు, టైకో డ్రమ్ బృందాల సభ్యులు ఆటపాటలతో ఆలరించారు. ఒకప్పుడు ప్రపంచంలోని అత్యంత కాలుష్యకారక నగరాల్లో ఒకటిగా కిటాక్యూషు ఉంది. అదే ఇప్పుడు అత్యంత స్వచ్ఛమైన నగరాల్లో ఒకటిగా ఉంది. ఈ అంశాన్ని మేయర్ టేకుచి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కిటాక్యూషు ప్రభుత్వం ..తెలంగాణ, హైదరాబాద్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. కాగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు వివరించారు. కిటాక్యూషు నగరంలో ఒకప్పుడు అత్యంత కల్‌తమైన మురాసకి నదిని అత్యంత స్వచ్ఛమైన నదిగా పునరుద్ధరించారు. దీని అధ్యయనంలో భాగంగా సీఎం బృందం ఓ మ్యూజియాన్ని సందర్శించింది. నడక ద్వారా నదీ తీరాన్ని పరిశీలించింది.

# వక్ఫ్ సవరణతో పేద ముస్లింలకు న్యాయం

(మొదటి పేజీ తరువాయి)


ఎంఐఎం పార్టీకి కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మద్దతు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా బడా చోర్‌లందరూ కలిసి మీటింగ్ పెట్టారని విమర్శించారు. టైటిల్ డీడ్ లేని భూములను వక్ఫ్ పేరుతో ఆక్రమించుకున్న చరిత్ర ఎంఐఎం పార్టీదని మండిపడ్డారు. 8 లక్షల ఎకరాల భూమి, రూ.10 లక్షల కోట్ల సంపద ఉన్నా.. ఒక్క పేద వాడికి కూడా వక్ఫ్ సంస్థ ఉపయోగపడలేదని విమర్శించారు. తాము సభ పెడితే పరిస్థితి మరోలా ఉంటుందని హెచ్చరించారు.

శనివారం హైదరాబాద్‌లో జరిగిన సభకు కర్త, కర్మ, క్రియ రేవంత్‌రెడ్డి అని.. మీటింగ్‌కు నిధులు సమకూర్చింది కూడా ఆయనేనని ఆరోపించారు. మంచి ఉద్దేశంతో వక్ఫ్ సవరణ చట్టాన్ని తెస్తే మత కోణంలో ప్రతిపక్షాలు విద్వేషాలను రెచ్చగొడుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# తన బిడ్డ ఏమైపోతుందోననే బెంగతో..

జీడిమెట్ల, : పుట్టుక నుంచి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న ఓ తల్లి.. తాను చనిపోతే కుమార్తె ఏమైపోతుందోనన్న బెంగతో బిడ్డతో సహా ఆత్మహత్యకు యత్నించింది. కూల్‌డ్రింక్‌లో ఎలుకల మందు కలిపి చిన్నారికి తాగించి.. ఆపై తానూ అదే విషాన్ని మింగింది. ఈ క్రమంలో కుమార్తె మృతి చెంద గా.. తల్లి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఈ ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో జరిగింది. గుంటూరు జిల్లా నర్సారావుపేటకు చెందిన నంబూరి సాంబశివరావు.. బాపట్ల మండలం మిన్నేకల్లు గ్రామానికి చెందిన కృష్ణ పావని(33)కి తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. పెళ్లయిన నాలుగేళ్లకు వీరికి పాప పుట్టింది. సాంబశివరావు హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. పావని ఇంటి వద్దనే ఉంటూ కుమార్తెను చూసుకుంటోంది. పావని పుట్టుకతోనే మానసిక వ్యాధితో బాధపడుతోంది. నరాల బలహీనత, తీవ్ర కోపం వంటి సమస్యలతో ఆమె సతమవుతుండేది. ఇదే వ్యాధి తన కుమార్తె జశ్విని(4) కూడా ఉందన్న అనుమానం పావనిలో బలపడింది. ఈ బాధను భరించలేక ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న పావని.. తాను మరణిస్తే కుమార్తె భవిష్యత్ ఎమవుతుందోనని ఆందోళనకు గురైంది. ఈ క్రమంలో 18న భర్త ఉద్యోగానికి వెళ్లగా.. సాయంత్రం 4.30 గంటల సమయంలో కూల్‌డ్రింక్‌లో ఎలుకల మందు కలిపి కుమార్తెకు తాగించి, తాను కూడా తాగింది. శనివారం తెల్లవారుజామున తల్లీ కూతుళ్ల పరిస్థితి విషమిస్తుండటంతో భర్తకు అనుమానం వచ్చి గట్టిగా నిలదీశాడు. దీంతో పావని జరిగిన విషయం చెప్పింది. వెంటనే సాంబశివరావు తల్లీ బిడ్డలను ఆసుపత్రికి తరలించాడు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి జశ్విక చనిపోయింది. పావని పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

# 'వక్ఫ్' సవరణను అమలు కానివ్వం: షబ్బీర్



సుభాష్‌నగర్,: ఎట్టి పరిస్థితుల్లోనూ వక్ఫ్ బోర్డు చట్ట సవరణను అమలు కానివ్వబోమని, చట్ట ప్రకారం కోర్టుల ద్వారా అడ్డుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బోధన్ రోడ్డులో వక్ఫ్ బోర్డు చట్ట సవరణకు వ్యతిరేకంగా ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. వక్ఫ్ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుని ముస్లిం మైనార్టీ సమాజాన్ని బలహీనపర్చేలా కేంద్రం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డు చట్ట సవరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ తరపున సుప్రీంకోర్టులో సొంత ఖర్చులతో పిటిషన్ దాఖలు చేశానని తెలిపారు. ఈ సవరణ చట్టబద్ధతపై సుప్రీంకోర్టు ఇప్పటికే విచారణ మొదలు పెట్టి కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేస్తూ వివరణ కోరిందని షబ్బీర్ అలీ చెప్పారు. గతంలో ముస్లింలు మాత్రమే వక్ఫ్ కౌన్సిల్ బోర్డులో భాగమని, సవరణ తర్వాత హిందువులు కూడా భాగం కావచ్చునని, ఇది పార్లమెంటరీ చట్టం ప్రాథమిక హక్కులను ప్రత్యక్షంగా ఉల్లంఘించడమేనని ఆయన పేర్కొన్నారు. భారత అత్యుత్తమ న్యాయస్థానం సుప్రీంకోర్టుపై తమకు పూర్తి నమ్మకం ఉందని, తప్పక న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, రైతు కమిషన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువనేతలకు కొప్పుల ఈశ్వర్ ఆదర్శం

హైదరాబాద్: కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారికి, రాజకీయాల్లోకి రావాలని అనుకుంటున్న వారికి కొప్పుల ఈశ్వర్ ఆదర్శమని బీఆర్‌ఎస్ నేత హరీశ్ రావు అన్నారు. బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జీవితానుభవాల సమాహారం 'ఒక ప్రస్థానం యాభై ఏళ్ల ప్రయాణం' అనే పుస్తకాన్ని హైదరాబాద్‌లోని జలవిహార్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ.. కోపం, అసహనం ఇసుమంతైనా లేని ఈశ్వర్‌లోని పోరాటయోధుడిని ఈ పుస్తకం పరిచయం చేస్తుందని పేర్కొన్నారు. బొగ్గు గని కూలీ నుంచి మంత్రి వరకు సాగిన ఈశ్వర్ ప్రస్థానం ఆదర్శనీయమని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం, పార్టీ కోసం నిజాయతీగా పనిచేస్తే పదవులు వాటంతటవే వస్తాయనడానికి కొప్పుల ఈశ్వర్ నిదర్శనం అన్నారు. ఈశ్వర్ ఎదుగుదలలో ఆయన జీవిత భాగస్వామి స్నేహలత సహకారం ఎంతో ఉందని ప్రశంసించారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికోద్యమ, నక్సల్బరీ, మలిదశ తెలంగాణ పోరాటాల చరిత్రను అధ్యయనం చేయడానికి ఈ పుస్తకం ఉపయోగపడుతుంది అన్నారు. మాజీ మంత్రులు మొహమ్మద్ అలీ, జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్ తదితరులు మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ వ్యక్తిత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత నూతి మల్లన్న, సినీ రచయిత, ఎంపీ ప్రసాద్, జస్టిస్ చంద్రయ్య, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ గంటా చక్రపాణి, మండలి ఉప సభాపతి బండ ప్రకాశ్, ఎమ్మెల్సీ రమణ, సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి, సీపీఐ (ఎంఎల్) నేత వేములపల్లి వెంకట్రావు, సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, సినీ దర్శకుడు ఎన్.శంకర్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం- 2004-2005



- శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాల శంకర్పల్లి
- హనుమంత్ రెడ్డి ప్రిన్సిపాల్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** 20సంవత్సరాల తర్వాత జీవితంలో స్థిరపడి ఒకే వేదికపై అందరూ చిన్ననాటి తరగతిగది చిలిపి చేష్టలను నెమరు వేసుకున్నారు.రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం వివేకానంద ఉన్నత పాఠశాలలో 2004-2005 సంవత్సరంలో పదవ తరగతి చదివి తదనంతరం వారి వారి వృత్తి,ఉద్యోగాలలో స్థిరపడిపోయారు. అయితే వారంతా ప్రస్తుతం ఒకే వేదికపై చార్వి ఫోమ్ హౌస్, భానూరు. లో ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని తమ చిన్ననాటి అనుభవాలను వేదికపై పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమంత్ రెడ్డి ప్రిన్సిపాల్ రాఘవేంద్ర రాజు, మునీర్ పాషా, హాజరయ్యారు. వారు మాట్లాడుతూ. పాఠశాలలోని తరగతి గదిలో జరిగిన సంఘటనలను పూర్వ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థుల సమక్షంలో వారి వారి అభిప్రాయాలను పంచుకొని ఆనందంగా గడిపారు. 20సంవత్సరాల అనంతరం ఇలా అందరూ ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని వారి వారి అభిప్రాయాలలో వెలి బుచ్చారు. అప్పట్లో ఉపాధ్యాయులుగా పనిచేసిన కొందరు మాట్లాడుతూ20 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

# ఘనంగా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు

## తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య





**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చిన్న కొండూరు రోడ్డులో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవంతుడు ఆయన కు పూర్తి ఆయురారోగ్యాలు కల్పిస్తూ ఆశీర్వదించాలని కోరారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను ఆదివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అని ముందుచూపుతో ప్రజల కోసం, ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే మహోన్నతమైన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హైటెక్ సిటీ, విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డు, సైబరాబాద్, ఐటీ రంగాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చినటువంటి ఘనత చంద్రబాబు నాయుడు కి దక్కుతుందన్నారు. రాబోయే రోజులలో 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిచే విధంగా ఆయన రూపకర్తగా వ్యవహరిస్తూ ఇట్టి విషయాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీకి వివరించినటువంటి నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. మిగులు బడ్జెట్ ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేశారని ఆరోపించారు. అనంతరం చౌటుప్పల పట్టణ అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు పనిచేసినటువంటి వరగంటి సాయిల్ గౌడ్ ని, పార్టీ సీనియర్ నాయకులు వరగంటి బోవయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్, చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుంకర జంగయ్య గౌడ్, కార్యదర్శి సిలువేరు రాజు, మండల కార్యనిర్వాహక కార్యదర్శి తడక కోటేష్, మండల రైతు అధ్యక్షులు ముత్యాల పాపిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవింద చారి, పట్టణ ఉపాధ్యక్షులు గోశిక పాండు, తొర్పునూరి శ్రీనివాస్ గౌడ్, నూనె వెంకటేశం, గుర్రం నరసింహ, యాట వెంకటేశం, కృష్ణ తేజ, నూనె లింగస్వామి, తిగుళ్ళ ఐలయ్య, కోటేష్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గం మల్లాపూర్ లో ఏ వై ఆర్ కన్వెన్షన్ హాల్లో తుక్కుగూడ గ్రామానికి చెందిన ముప్పిడి శ్రీదర్ గౌడ్ అన్న నరసింహ గౌడ్ కుమారుడు కేదార్ నాథ్ గౌడ్ ,స్వాతి వివాహానికి హాజరైన మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించరూ.అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో జరిగిన శుభకార్యాలకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నిద్రపోతున్న సివిల్ సప్లై అధికారులు

## కోర్టు డైరెక్షన్లో ప్యాడి సంచులను లెక్కపెట్టిన టాస్క్ ఫోర్స్ అధికారులు.

## ప్యాడి సంచులను పివిసి తప్పుడు లెక్కలు చూపిన సివిల్ సప్లై అధికారులు.



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని ఒక మిల్లుల్ని సివిల్ సప్లై అధికారులు కేసు చేయడం జరిగింది. కేసు చేసే క్రమంలో ప్యాడి బ్యాగ్స్ ఎన్ని ఉన్నాయని డీఎస్ఓ ఆధ్వర్యంలో డీటీలు పివిసి చేయాల్సి ఉంటుంది 65 వేల సంచులు పాడి సంచులు ఉన్నట్లుగా లెక్క చూపారు. గాలి లెక్కల్లో వేసి ఎక్కడో ఉండి ప్యాడి బ్యాగ్స్ కట్టాల్సి ఉన్నప్పటికీ గాలి లెక్కల మాదిరిగా 65000 సంచులున్నట్లుగా బ్యాగ్స్ ఉన్నట్లుగా కేసులు నమోదు చేశారు. మిల్లు ఓనరు ప్యాడి బ్యాగ్స్ ఎక్కువగా ఉన్నాయి మా మిల్లులో అని కోర్టు వెళ్లడంతో థర్డ్ పార్టీ ఆధ్వర్యంలో పీవీసి మళ్లీ చేయాలని కోర్టు డైరెక్షన్ ఇవ్వడంతో టాస్ఫోర్స్ అధికారులు వనపర్తి జిల్లా సివిల్ సప్లై అధికారులు మిల్లులోని ప్యాడి బ్యాగ్స్ లెక్క కట్టాల్సి వచ్చింది తీరా మిల్లులోని ప్యాడి బ్యాగ్స్ గతం కంటే 19 81 బ్యాగ్స్ వేరియేషన్ వచ్చిందని దీని విలువ రెండు కోట్ల 30 లక్షల రూపాయలు ఉంటుందని ఈ నివేదికను ఉన్నంత అధికారులకు అప్పచెబుతామని తెలిపారు. కానీ కోర్టు డైరెక్షన్ ఇచ్చి థర్డ్ పార్టీ ఆధ్వర్యంలో ప్యాడి బ్యాగ్స్ ను లెక్క కట్టాలని చెప్పితే తప్ప సరైన లెక్కలు చూపియకుండా వనపర్తి జిల్లా సివిల్ సప్లై అధికారులు నిద్రపోతున్నందుకు ఇదే సాక్ష్యం. వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా ఉన్నట్లు కోర్టు డైరెక్షన్ ఆధ్వర్యంలో జరిగిన పీ వి సి చేసిన టాస్క్ ఫోర్స్ అధికారులు లెక్కల తేటతెల్లం వెల్లడైది. గతంలో పీవీసీ చేసిన వనపర్తి సివిల్ సప్లై అధికారులు లెక్కలు ఎలా ఉన్నాయో తేటతెల్లడం వెల్లడైంది.

# సీయోను నివాస ప్రార్థన మందిరంలో ఘనంగా ఈస్టర్ ఆరాధన వేడుకలు

పాస్టర్ వి జాన్ పాల్





**కోదాడ ఏప్రిల్ 20 ( క్రైమ్ మిర్రర్ :** కోదాడ మున్సిపల్ పరిధిలో స్థానిక తమ్మర బండపాలెంలో సీయోను నివాస ప్రార్థన మందిరంలో ఈస్టర్ వేడుకలుఈ సందర్భంగా స్థానిక సీయోను నివాస మందిరం నందు ప్రత్యేకప్రార్థన వేడుకలను పాస్టర్ వి. జాన్ పాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చర్చిలో ఏసుప్రభు యొక్క ప్రేమను చాటి చెప్పారు ఏసుప్రభు మనుషుల పాప క్షమాపణ నిమిత్తం కలవరి సిలువలో మరణించి మరల మూడవ దినమున తిరిగి లేచి తన పరిశుద్ధ రక్తము ద్వారా లోక పాపములను కడిగి వేసి లోక పాపములనుమోసుకొని పోవు దేవుని గొర్రె పిల్లగా అవతరించి ఉన్నాడని వారు కొనియాడారు అనంతరం సంఘ గాయని గాయకులు ప్రత్యేకమైన పాటలు పాడి. అనంతరం స్వీట్స్ పంచి%ా% కేక్ కట్ చేసి, దేవుని మహిమ పరిచారు మహిళలు యవనస్తులు ప్రత్యేకమైన ప్రార్థనలు చేసి దేవుని కొనియాడారు.

# కర్ణాటక మాజీ డీజీపీ అనుమానాస్పద మృతి

**బెంగళూరులోని నివాసంలో విగతజీవుడిగా ఓం ప్రకాశ్**

**హత్య అని భావిస్తున్న పోలీసులు**

**ఓ కుటుంబ సభ్యుడి ప్రమేయం ఉండొచ్చని అనుమానం**



కర్ణాటక రాష్ట్ర మాజీ డీజీపీ ఓం ప్రకాశ్ (68) అనుమానాస్పద స్థితిలో మరణించారు. బెంగళూరులోని ఆయన నివాసంలో నేడు విగతజీవుడిగా కనిపించారు. హత్య అని అనుమానాలు వ్యక్తమవుతుండటంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని గమనించిన అధికారులు, ఇది సహజ మరణం కాకపోవచ్చని, హత్య జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో ఓ కుటుంబ సభ్యుడి ప్రమేయం ఉండవచ్చనే కోణంలోనూ విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది. 1981 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ఓం ప్రకాశ్, బీహార్‌లోని చంపారన్ ప్రాంతానికి చెందినవారు. ఎమ్మెస్సీ (జియాలజీ) విద్యార్హత కలిగిన ఆయన, 2015 మార్చి 1న కర్ణాటక డీజీపీగా బాధ్యతలు స్వీకరించి, సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ప్రస్తుతం, ఓం ప్రకాశ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మృతికి గల కచ్చితమైన కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ అనుమానాస్పద మృతి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, అన్ని కోణాల్లోనూ దర్యాప్తు ముమ్మరం చేశారు.



## ‘తెలంగాణలో జనజాతర.. ఇది మన జాతర’

ఖమ్మం: వచ్చేవారం బీఆర్ఎస్ పార్టీ నిర్వహించబోయే రజతోత్సవ సభతో తెలంగాణలో ఒక ఉత్సవ వాతావరణం నెలకొందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ఖమ్మంలో మాట్లాడిన కవిత.. తెలంగాణలో జన జాతర, ఇది మన జాతర అని ప్రజలు ఆలోచిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నారని, కానీ ధాన్యం తడిసిపోతే కనీసం పట్టించుకోలేదన్నారు. ‘రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది రైతులు కన్నీళ్లు కారుస్తున్నారు. కనీసం రైతుల కష్టాల మీద ఒక్క రివ్యూ కూడా చేయటం లేదు. రైతుల కష్టాల మీద ఈ ప్రభుత్వం కనీసం ఒక మాట కూడా మాట్లాడలేదు. ముఖ్యమంత్రి తర్వాత అంత స్థాయిలో ఉన్న ఉప ముఖ్యమంత్రి ఈ జిల్లాతోనే ఉన్నారు. డిప్యూటీ సీఎం అంటే ఎంత బాధ్యత .. ఆలోచన ఉండాలి...? , ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఒకరి మీద ఒకరు ఆధిపత్యం చలాయించుకుంటున్నారు .. తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవట్లేదు. ఖమ్మం జిల్లా అంటే కమ్యూనిస్టుల జిల్లా అని పేరు ఉంది. ప్రశ్నించే కమ్యూనిస్టు కూడా ప్రశ్నించకపోవడంతో కమ్యూనిజం మీద నమ్మకం సన్నగిల్లింది. ఖమ్మం జిల్లాలో ఉన్న కమ్యూనిస్టు పెద్దలు ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం వల్లే ప్రశ్నించడం లేదా.?. తెలంగాణ ఏర్పడిన 9 /10 నెలల్లోనే ఇదే జిల్లాలో భక్త రామదాసు ప్రాజెక్టు కట్టించి 60,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. ప్రభుత్వం ఏర్పడి 15/ 16 నెలలు అయింది . ఒక కొత్త పథకం లేదు. కొత్త ప్రాజెక్టు లేదు. ముఖ్యమంత్రి గారి పాలన గురించి, మాటల గురించి చెప్పనవసరంలేదు. నేను ఖమ్మం రాగానే ఒక కాంగ్రెస్ పార్టీ నాయకుడు తన బాధను వ్యక్తం చేశాడు. గ్రామ శాఖ పదవికి రాజీనామా చేశారని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి జపాన్ పర్యటన చేస్తున్నారు తప్ప .. వాన పడి రాష్ట్ర రైతుల అవస్థలు పడుతుంటే ముఖ్యమంత్రి గారు కనీసం స్పందించలేదు. రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు రూ. 20,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా . ప్రభుత్వం తక్షణం నష్ట పరిహారం చెల్లించాలి . అధికారులను అప్రమత్తం చేయాలి. రాష్ట్రంలో పరిపాలన పడకేసింది. మంత్రులు ములుగు పర్యటనకు పోతే.. ఆసుపత్రిలో దుస్థితి వల్ల చనిపోయిన పసిపాపను చూపించారు. ముఖ్యమంత్రి గారు చెప్పిన ఏ ఒక్క పని అమలు చేయలేదు. రైతు రుణమాఫీ సంపూర్ణం చేశామని ఘోరమైన అబద్ధాలు చెబుతున్నారు. రైతు కూలీలకు ఇస్తామన్న రైతుభరోసా పథకం ఏది..?? , కేసీఆర్ ఇచ్చిన ప్రతీ మాటను నెరవేర్చారు. ప్రభుత్వం రాష్ట్ర ప్రజల మన్ననలు కోల్పోయింది. ఈ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ ప్రతినిధులను ప్రజలు ఎక్కడికి నిలదీయాలి. ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ ను ఎంకరేజ్ చేయండి. ఏప్రిల్ 27న టిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి.. బలమైన నాయకత్వం ఉన్న ఖమ్మం జిల్లా నుంచి ప్రజానికం పెద్ద ఎత్తున తరలిరావాలని ఆహ్వానిస్తున్న’ అని కవిత విజ్ఞప్తిచేశారు. .

# స్మిత సబర్వాల్ ధిక్కార స్వరం!

**కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంలో వెనక్కి తగ్గని ఐఏఎస్**

**పోలీసులు నోటీసులకు ఘాటుగా బదులిచ్చిన వైనం**

**ఫోటో షేర్ చేసిన 2వేల మంది ఇతరులపై చర్యలు తీసుకున్నారా? అని పోలీసులకు ప్రశ్న**

**లేకుంటే చట్టముందు సమానత్వం, తటస్థట సూత్రాల ఉల్లంఘననే అని వ్యాఖ్య**

**ఓడిన వారికోసమే ఆ ఐఏఎస్ ఏడ్పు అని పరోక్షంగా స్పందించిన సీఎం సీపీఆర్వో**

హైదరాబాద్: కంచె గచ్చిబౌలి భూముల వ?్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తన ధిక్కార స్వరాన్ని సీనియర్ ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ మరింత పదునుపెట్టారు!. కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఏఐతో రూపొందించిన ఓ ఫేక్ ఫోటోను ‘హాయ్ హైదరాబాద్’ అనే హాండిల్ గత మార్చి 31న సోషల్ మీడియా ‘ఎక్స్’ వేదికగా పోస్టు చేయగా, ఈ పోస్టును స్మిత సబర్వాల్ షేర్ చేశారు. హెచ్‌సీయూలో ఉన్న మష్రూమ్ రాక్, దాని ముందు భారీ సంఖ్యలో బుల్డోజర్లు, వాటి ముందు నెమలి, రెండు జింకలతో ‘గిబ్లీ? ఆర్ట్’ తరహాలో ఏఐతో రూపొందించిన ఆ చిత్రానికి ‘సేవ్ హెచ్‌సీయూ..సేవ్ హైదరాబాద్ బయోడైవర్సిటీ’ వంటి నినాదాలను జోడించి ‘హాయ్ హైదరాబాద్’ పోస్టు చేయగా, బాధ్యతయుతమైన పదవిలో ఉండి స్మిత సబర్వాల్ పోస్టు చేయడం ప్రభుత్వానికి రుచించలేదు. ఈ వ?్యవహారంలో గచ్చిబౌలి పోలీసులు ఆమె నుంచి వివరణ కోరుతూ ఈ నెల 12న నోటిసులు జారీ చేయగా, ఆమె తగ్గేదే లే అంటూ తన సోషల్ మీడియా యాక్టివిజాన్ని కొనసాగిస్తున్నారు. ‘చట్టానికి కట్టుబడి ఉండే పౌరురాలిగా గచ్చిబౌలి పోలీసులకు సంపూర్ణ సహకారం అందించాను. భారతీయ నాగరిక సురక్ష సంహిత(బీఎన్ఎస్ఎస్) చట?ం కింద ఇచి?్చన నోటీసులకు నా స్టేట్మెంట్‌ను ఈ రోజు ఇచ్చాను. ఆ పోస్టును 2వేల మంది షేర్ చేశారు. వారందరిపై ఇదే తరహాలో చర్యలకు ఉపక్రమించారా? అని స్పష్టత సైతం కోరిన. ఒక వేళ చర్యలు తీసుకోకుంటే, కొందరిని లక్ష్యంగా చేసుకోడం ఆందోళనకలిగించే అంశం. చట్టం ముందు సమానత్వం, తటస్థట వంటి సూత్రాల విషయంలో రాజీపడినట్టు అర్థం అవుతుంది.’ అని ఆమె శనివారం ‘ఎక్స్’ వేదికగా కొత్త పోస్టు పెట?్టడంతో మరింత వేడి రాజుకుంది. కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ?్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన మధ్యంతర ఆదేశాలకు సంబంధించిన వార్తను సైతం



కొన్ని రోజుల ముందు షేర్ చేశారు.

‘ప్రభుత్వం ధ్వంసం చేసిన 100 ఎకరాల్లో పచ్చదనాన్ని పునరుద్ధరించడానికి ప్రణాళికతో రండి. లేకుంటే అధికారులు జైలుకు వెళ్లక తప్పదు’ అని సుప్రీం కోర్టు చేసిన తీవ్రమైన వాఖ్యాలు ఆ వార్తలో ఉండడం గమనార్హం. ఈ వ్యవహారంలో తనకు పోలీసులు నోటిసులు ఇవ్వడాన్ని ప్రశ్నిస్తూ ‘ఎక్స్’ వేదికగా కొందరు చేసిన పోస్టులను సైతం ఆమె షేర్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని అసభ్య పదజాలంతో ఓ వృద్ధుడు దూషిస్తున్న వీడియో పోస్టు చేసినందుకు గాను ఇటీవల అరెస్టై విడుదలైన ‘యూట్యూబ్’ మహిళా జర్నలిస్టు? రేవతి సైతం స్మిత సబర్వాల్‌కు మద్దతుగా ‘ఎక్స్’లో ఓ పోస్టు పెట్టగా, దానిని సైతం ఆమె షేర్ చేశారు. ఈ మొత్తానికి ఈ వ్యవహారంలో స్మిత సబర్వాల్ పంతం వీడకుండా తన ధిక్కార స్వరాన్ని వినిపిస్తుండడం గమనార్హం. ఆమెకు బీఆర్ఎస్ మద్ధతుదారులు మద్దతు తెలుపుతుండగా, కాంగ్రెస్ మద్దతుదారులు తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు.

**వివాదాలు కొత్త కాదు...**

స్మితా సబర్వాల్ ఇటీవల కాలంలో సోషల్ మీడియా యాక్టివిజంతో తరుచూ వార్తల్లో ఉంటున్నారు. బిల్కిస్ బాను సామూహిక అత్యాచారం కేసులో దోషులకు క్షమాభిక్ష ప్రసాదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ అప్పట్లో ఆమె చేసిన పోస్టులు వైరల్ అయ్యాయి. బీజేపీ మద్ధతుదారులు ఆమెకు వ్యతిరకంగా అప్పట్లో తీవ్రంగా ట్రోల్ చేశారు. ఇక నకిలీ వికలాంగ సర్టిఫికేట్‌తో పూజా ఖేద్కర్ అని యువతి ఐఏఎస్ కావడం ఇటీవల తీవ్ర వివాదస్పదమైంది. ఈ నేపథ్యంలో ఐఏఎస్ అధికారుల నియామకాల్లో వికలాంగుల కోటాను వ్యతిరేకిస్తూ ఆమె పెట్టిన పోస్టులను చాలా మంది తప్పుబట్టారు. ఐఏఎస్‌లు కఠోర శ్రమ చేయాల్సి ఉంటుందని, వికలాంగులతో సాధ్యం కాదని ఆమె అభిప్రాయం వ్యక్తం చేయగా, వికలాంగ సంఘాలు తీవ్ర అభ్యంతరం తెలిపాయి. ఆమెకు వ్యతిరేకంగా కొందరు హైకోర్టులో కేసు వేయగా, ఆమె వ?్యక్తిగత స్థాయిలో చేసిన వ్యాఖ్యాలకు చర్యలు తీసుకోలేమని కోర్టు కొటి?్టవేసింది.

**ఓడిన వారి కోసమేనా ఏడ్పు..? : సీఎం సీపీఆర్వో ప్రశ్న**

స్మిత సబర్వాల్ వ్యవహారంపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకపోయినా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యప్రజాసంబంధాల అధికారి(సీపీఆర్వో) బోరెడ్డి ఆయోధ్య రెడ్డి ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. స్మిత సబర్వాల్ పేరును ప్రస్తావించకుండా ఆమె వైఖరీని ఆయన పరోక్షంగా ప్రశ్నించారు. ‘ఆ ఐఏఎస్ అధికారి ‘దృష్టికోణం’లో మార్పు ఎందుకు వచ్చినట్టు? అధికార మార్పిడి జరిగితే అభిప్రాయాలు మారొచ్చా? అప్పుడు(బీఆర్ఎస్ హయాంలో) ముఖ్యమంత్రి కార్యాలయంలో నీటిపారుదల శాఖ బాధ్యతలు నిర్వహించినప్పుడు ఎలాంటి అనుమతులు లేకుండా అడవులను నరికించి, వన్యప్రాణులను తరమింది వీరే.

## ప్రియుడి మోజులో పడి భర్తను చంపిన భార్య

**సాంకేతిక పరిజ్ఞానంతో హత్యకేసును ఛేదించిన పోలీసులు**

**ఐదుగురు నిందితులకు రిమాండ్**

వనపర్తి(మహబూబ్‌నగర్): వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నా డని కట్టుకున్న భర్తను కడతేర్చిందో భార్య. వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడించారు. సూగూరు గ్రామానికి చెందిన రవి, అతడి భార్య సునీత మేస్త్రి నరేశ్ వద్ద పనిచేస్తుండే వారు. క్రమంలో శ్రీరంగాపూర్‌కు చెందిన అరవింద్‌తో సునీతకు పరిచయమై వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం భర్త రవికి తెలియడంతో అరవింద్‌ను హెచ్చరించాడు. అప్పటి నుంచి రవి తన భార్య సునీతను ఇబ్బంది పెడుతుండేవాడు. ఈ క్రమంలో తన భర్త అడ్డు తొలగించాలని ప్రియుడు అరవింద్‌కు చెప్పడంతో గత నెల 18న అతడు తన స్నేహితులైన భగవంతు, గిరితో కలిసి అయ్యవారిపల్లిలో మద్యం తాగుతూ రవి హత్యకు పథకం రచించారు. ఈ మేరకు మార్చి 19న సాయంత్రం అరవింద్ తన స్నేహితుడైన సూగూరుకు చెందిన బాష కారును అవసరం ఉందని తీసుకుని అయ్యవారిపల్లిలో భగవంతు, గిరిని ఎక్కించుకున్నాడు. వెంకటాపురంలో ఒక కిరాణం షాపులో మద్యం, వాటర్ బాటిల్స్, నల్ల కవర్స్ తీసుకున్నారు. అక్కడి నుంచి సూగూరుకు వెళ్లి ఆంజనేయులు అనే వ్యక్తితో రవికి ఫోన్ చేయించి మద్యం తాగుదామని పిలిపించారు. వారి వద్దకు వచ్చిన రవిని కారులో ఎక్కించుకుని గ్రామ సమీపంలోని శ్మశానవాటిక వద్దకు వెళ్లి మద్యం తాగారు. రవి మత్తులోకి వెళ్లిన తర్వాత అందరూ కలిసి అతడి ముఖానికి ప్లాస్టిక్ కవర్లు చుట్టి ఊపిరాకుండా చేసి చంపారు. ఎవరికీ అనుమానం రాకూడదని కొత్త సూగూరు ఊరి బయట రోడ్డు పక్కన శవాన్ని ఉంచి, నేరానికి ఉపయోగించిన ప్లాస్టిక్ కవర్లను బూడిదపాడు వద్ద వాగులో పడేసి వెళ్లిపోయా రు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేపట్టారు.

## యూపీలో విషాద ఘటన

**ఆత్మహత్యకు పాల్పడిన 33 ఏళ్ల టెక్కీ మోహిత్ యాదవ్**

**పురుషులకు చట్టపరమైన రక్షణ లేదని ఆవేదన**

**అందుకే బలవన్మరణం చెందుతున్నానంటూ సెల్ఫీ వీడియో**

ఉత్తరప్రదేశ్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. భార్య, ఆమె కుటుంబ సభ్యుల నుంచి ఎదురవుతున్న మానసిక వేధింపులు భరించలేకపోతున్నానంటూ 33 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ (టెక్కీ) మోహిత్ యాదవ్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. బలవన్మరణానికి ముందు ఆయన రికార్డ్ చేసిన వీడియో సందేశం తీవ్ర కలకలం రేపుతోంది. పురుషులకు చట్టపరమైన రక్షణ లేకపోవడం వల్లే తాను ఈ కఠిన నిర్ణయం తీసుకుంటున్నట్లు మోహిత్ ఆ వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. “ఈ వీడియో మీకు చేరే సమయానికి నేను ఈ లోకంలో ఉండను. బహుశా పురుషుల కోసం కూడా ఓ




చట్టం ఉండి ఉంటే నేను ఈ అఘాయిత్యానికి పాల్పడేవాడిని కాదేమో. నా భార్య, ఆమె కుటుంబ సభ్యులు పెడుతున్న మానసిక క్షోభను నేను భరించలేకపోతున్నాను. అమ్మానాన్న నన్ను క్షమించండి” అని మోహిత్ కన్నీటితో వీడియోలో పేర్కొన్నారు. “నా మరణం తర్వాత కూడా నాకు న్యాయం జరగకపోతే, నా అస్థికలను ఏదైనా మురుగు కాలువలో కలపండి” అని ఆయన ఆవేదనగా చెప్పడం తీవ్రంగా కలిచివేస్తోంది. తన భార్య ప్రియా యాదవ్ తన పేరిట ఉన్న ఇల్లు, ఆస్తిని ఆమె పేరు మీద రిజిస్టర్ చేయాలని బెదిరిస్తోందని మోహిత్ ఆరోపించారు. అలా చేయకపోతే తన కుటుంబాన్ని వరకట్న వేధింపుల కేసులో ఇరికిస్తానని హెచ్చరించిందని తెలిపారు. తన మామ మనోజ్ యాదవ్ తప్పుడు ఫిర్యాదు చేశారని, బావమరిది చంపేస్తానని బెదిరించాడని వాపోయారు. అంతేకాకుండా, తన భార్య గర్భం దాల్చితే అత్తగారు బలవంతంగా అబార్షన్ చేయించారని మోహిత్ ఆరోపించడం గమనార్హం. సరిగ్గా రెండు రోజుల క్రితమే ఉత్తరప్రదేశ్‌లోనే ఇలాంటి ఘటనే వెలుగు చూసింది. నిరంతరం వేధింపులు, ఆర్థిక డిమాండ్లతో తన భర్త, 34 ఏళ్ల మీడియా నిపుణుడు మోహిత్ త్యాగి ఆత్మహత్యకు కారణమైందన్న ఆరోపణలపై సంభాల్ ప్రాంతానికి చెందిన ప్రియాంక అనే 30 ఏళ్ల మహిళపై కేసు నమోదైంది. డిసెంబర్ 2020లో పెళ్లైన కొన్నాళ్లకే కష్టాలు మొదలయ్యాయని, పెళ్లి కానుకగా వచ్చిన నగలతో ఆమె వెళ్లిపోయిందని, మోహిత్ త్యాగి, అతని కుటుంబంపై తప్పుడు ఫిర్యాదులు చేసిందని మృతుడి సోదరుడు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. గతేడాది డిసెంబర్‌లో బెంగళూరుకు చెందిన 34 ఏళ్ల టెక్కీ అతుల్ సుభాష్ కూడా తన అపార్ట్‌మెంట్‌లో ఆత్మహత్య చేసుకున్నారు. చనిపోయే ముందు ఆయన 24 పేజీల లేఖ, ఒక వీడియో సందేశాన్ని వదిలివెళ్లారు.

## ‘ఇంటెలెక్చువల్స్ కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోంది’

హైదరాబాద్: కంపెనీల సెక్రటరీలు దేశ కార్పోరేట్ రంగానికి రూపు రేఖలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశ విదేశీ పెట్టుబడిదారులు మనదేశంలో పెట్టబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని, అందుకే మన దేశం గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్ గా వడివడిగా ముందుకు సాగుతోందన్నారు. నగరంలో ఖైరతాబాద్ లోని ఆనంద్ నగర్ కాలనీలో ఐసీఎస్ఐ(ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా)హైదరాబాద్ చాప్టర్ నూతన భవానికి భూమి పూజ చేసిన కిషన్‌రెడ్డి అనంతరం మాట్లాడారు. ‘ICSI




హైదరాబాద్ చాప్టర్ నూతన భవనానికి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉంది. కంపెనీ సెక్రటరీలు దేశ కార్పొరేట్ రంగానికి రూపురేఖలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. దేశ విదేశీ పెట్టుబడిదారులు మనదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అందుకే మన దేశం గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్ గా వడివడిగా ముందుకు సాగుతోంది. సత్యం వద(సత్యం పలుకు), ధర్మం చర(ధర్మం ఆచరించు) సూత్రం ఆధారంగా %×జూ×% పనిచేస్తోంది. ప్రతి కంపెనీ సెక్రటరీ ప్రతిరోజు ఈ సూత్రాన్ని ఆధారంగా పని చేస్తే దేశ వ్యాపార రంగం నిజాయితీ పారదర్శకతతో ముందుకు సాగుతుంది. ఇప్పటికే భారతదేశం ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. మరో రెండేళ్లలోనే 5 బిలియన్ మార్క్ దాటనుంది. ఈ విజయం మీలాంటి ప్రొఫెషనల్స్ హార్డ్ వర్క్, అంకితభావం, విలువలతో కూడిన వ్యాపారం వల్లే సాధ్యమైంది. ఇప్పటికే జర్మనీ, జపాన్ లాంటి దేశాలు మన టాలెంట్ ని గుర్తించి, కంపెనీ సెక్రటరీలు, లాయర్లు, అకౌంటెంట్లను వారి దేశాల్లో పనిచేసేందుకు నియమించుకుంటున్నాయి. ఇంటెలెక్చువల్స్ కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోంది. ఇంటలెక్చువల్, ప్రొఫెషనల్ స్కిల్స్ పెంచుకోవడం అంటే కేవలం వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే కాదు. సమాజంతోపాటు ప్రపంచ అభివృద్ధికి దోహదపడుతుందని విషయం గుర్తుంచుకోవాలి. భారత్ ఆత్మ నిర్భరత సాధించే దిశగా కంపెనీ ICSI లాంటి సంస్థలు కీలక పాత్ర పోషించాలని ఆశిస్తున్నాను’ అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# యాప్‌లకు ఏఐ ఏజెంట్లు

- శరవేగంగా నియమించుకుంటున్న కంపెనీలు
- 'గ్లోబర్ సీఆర్ఎం లీడర్ సేల్స్‌ఫోర్స్' నివేదికలో వెల్లడి
- రానున్న రెండేండ్లలో ఆయా కంపెనీల్లో కోడ్ జనరేషన్‌కు 100 శాతం ఏఐ వినియోగం



ప్రస్తుతం టెక్నాలజీ రంగంలో కృత్రిమ మేథస్సు (ఏఐ) సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఏఐ ఏడాదిలోనే సాఫ్ట్‌వేర్ కోడ్‌లన్నింటినీ రాసేస్తుందని ఇప్పటికే పలువురు టెక్నాలజీ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మనుషులు అందిస్తున్న కొన్ని సేవలను 'ఏఐ ఏజెంట్లు'గా పిలిచే యంత్రాలే చేయనున్నాయి మరి. ఇక ఆయా యాప్‌లను ఏఐ ఏజెంట్లు అభివృద్ధి చేయనున్నట్టు తాజాగా 'గ్లోబల్ సీఆర్ఎం లీడర్ సేల్స్ ఫోర్స్' తన నివేదికలో తెలిపింది. ఏఐతో ఉద్యోగ నియామకాల్లో సైతం భారీ మార్పులు వస్తాయని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్న నేపథ్యంలో దేశంలోని ప్రతీ 10మంది సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేసే లీడర్లలో 9మంది యాప్‌లను అభివృద్ధి చేసేందుకు సంప్రదాయ సాఫ్ట్‌వేర్ టూల్స్‌గా ఏఐ ఏజెంట్లు అవసరమని భావిస్తున్నట్టు రిపోర్టు వెల్లడించింది. దేశంలోని సాఫ్ట్‌వేర్లను అభివృద్ధి చేసే లీడర్లు.. ఏఐ ఏజెంట్లను వేగంగా నియమించుకుంటున్నట్టు రిపోర్టు వెల్లడించింది. రానున్న అభివృద్ధి యుగంలో ఏఐ యంత్రాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపింది.


91 శాతం ఏఐ ఏజెంట్ల నియామకం..

మన దేశంలోని 100మంది, ప్రపంచవ్యాప్తంగా ఉన్న 2 వేలమంది సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ లీడర్లు ఏజెంటిక్ ఏఐపై ఒకేలా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్టు ఈ నివేదిక వెల్లడించింది. సాఫ్ట్‌వేర్ల అభివృద్ధి భవిష్యత్తును రూపొందించడంలో ఏఐ సాధనాలు, ఏజెంట్ల ప్రాముఖ్యత పెరుగుతుండటం.. ఏఐ ఆధారిత అభివృద్ధివైపు స్పష్టమైన మార్పును సూచిస్తున్నట్టు అధ్యయనం తెలిపింది. భారత్‌లోని సాఫ్ట్‌వేర్ అభివృద్ధి లీడర్ల అభిప్రాయం ప్రకారం.. రానున్న రెండేండ్లలో 100 శాతం ఆయా కంపెనీల్లోని టీమ్‌లు కోడ్ జనరేషన్‌కు ఏఐని వినియోగించుకుంటాయని రిపోర్టు తెలిపింది. 91 శాతం కంపెనీల్లోని టీమ్‌లు ఏఐ ఏజెంట్లను నియమించుకుంటాయని వెల్లడించింది. ఏఐ ఏజెంట్లను నియమించుకునేందుకు ఆధునిక మౌలిక వసతులు, నైపుణ్యాలు, సామర్థ్యాలను పరీక్షించడం మరింత సవాలుగా మారనుందని 85 శాతం సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేసే లీడర్లు అభిప్రాయపడినట్టు రిపోర్టు తెలిపింది. అయితే ఇందులో 40 శాతం సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ లీడర్లు తమ వద్ద ఏఐ ఏజెంట్లను నియమించుకోవడానికి పరీక్ష సామర్థ్య ప్రక్రియ పూర్తిగా లేదని అభిప్రాయపడినట్టు రిపోర్టు వెల్లడించింది.

కీలకంగా మారనున్న 'ఏజెంటిక్ ఏఐ'

మనిషి జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేకుండా, స్వతంత్రంగా నిర్దిష్ట పనులను పూర్తి చేసేందుకు ఉపయోగపడే ఏఐ సిస్టమ్‌లను 'అటానమస్ ఏజెంట్లు'గా వ్యవహరిస్తారు. వివిధ పనులు, ప్రక్రియలను ఆటోమేట్ చేసేందుకు వీటిని వినియోగించుకునే విధానాన్ని ఏజెంటిక్ ఏఐగా పరిగణిస్తారు. అయితే డెవలపర్లు కోడ్ రాయడం, డీబగ్గింగ్ వంటి సాధారణ పనుల నుంచి మరింత వ్యూహాత్మకంగా, ప్రభావవంతంగా 'ఏజెంటిక్ ఏఐ' చొరవ చూపనున్నట్టు రిపోర్టు చెప్పింది. డెవలపర్లు లో-కోడ్, నో-కోడ్ సాధనాలతో నడిచే ఏజెంట్లను ఎక్కువగా ఉపయోగిస్తుండగా.. డెవలపర్ల కోడింగ్ సామర్థ్యాలతో సంబంధం లేకుండా.. అభివృద్ధి వేగంగా, సులభంగా, సమర్ధవంతంగా మారనుంది.

## లావాదేవీల్లో జాగ్రత్తలు తప్పనిసరి..
## పరిమితి దాటితే పన్ను బాదుడు షురూ..!



భారతదేశంలోని బ్యాంకింగ్ రంగంలో ప్రస్తుతం డిజిటల్ విప్లవం కొనసాగుతుంది. ముఖ్యంగా నోట్ల రద్దు తర్వాత తీసుకొచ్చి యూపీఐ చెల్లింపులు కారణంగా లావాదేవీల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. అయితే బ్యాంకు ఖాతా నిర్వహణలో చేసే కొన్ని తప్పుల వల్ల ఆదాయపు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో బ్యాంకు ఖాతా నిర్వహణలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం. దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయంటే ప్రజలు తమ ఆర్థిక నిర్వహణ కోసం పొదుపు బ్యాంకు ఖాతాలను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థం. అయితే ఆ ఖాతాలకు ఆర్థిక పరిమితి ఉందని అది దాటితే ఆదాయపు పన్ను శాఖ నోటీసులు ఇస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రజలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమ పొదుపు ఖాతాలో రూ. 10 లక్షల వరకు నగదు జమ చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే ఈ పరిమితిని మించిపోవడం వల్ల ఆటోమెటిక్‌గా పన్ను విధించరు. అయితే ఆదాయపు పన్ను శాఖ అధికారులు మాత్రం నోటీసులు ఇస్తారు. వార్షిక సమాచార రిటర్న్ (ఏఐఆర్) ఫ్రేమ్‌వర్క్ కింద బ్యాంకులు అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. మీ డిపాజిట్లు రూ. 10 లక్షల పరిమితిని దాటితే ఆ నిధుల మూలాన్ని మీరు వివరించాల్సి ఉంటుంది. మూలాన్ని అధికారులకు నివేదించడంతో ఇబ్బందులు ఎదురైతే ఆ మొత్తంపై 60 శాతం వరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత బ్యాంకుల్లో రూ. 50,000 వరకు నగదు డిపాజిట్ల కోసం మీరు మీ పాన్ కార్డును చూపించాల్సిన అవసరం లేదు. ఆ మొత్తాన్ని మించిన ఏదైనా లావాదేవీ చేయాలంటే కచ్చితంగా పాన్ వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ నిబంధన వల్ల లెక్కించని సంపదను పర్యవేక్షించడానికి, అలాగే బ్యాంకింగ్ మార్గాల ద్వారా సంభావ్య మనీలాండరింగ్‌ను అరికట్టడానికి వీలు అవుతుంది. అలాగే ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు లేదా డిజిటల్ కెమెరాలు వంటి అధిక-విలువ కొనుగోళ్లకు రసీదులు, ఇన్‌వాయిస్‌లను నిర్వహించడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఆదాయపు పన్ను అంచనాల సమయంలో ఈ రికార్డులు కీలకమైన డాక్యుమెంటేషన్‌గా ఉపయోగపడతాయి. ప్రత్యేకించి అలాంటి వస్తువుల విలువ మీరు నివేదించిన ఆదాయానికి అసమానంగా కనిపించినప్పుడు.



## మొదటి నెలలోనే రికార్డు సృష్టించిన భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ రైలు

భారత రైల్వేలు ఎల్లప్పుడూ భారతదేశ ఆర్థిక వ్యవస్థ, కనెక్టివిటీకి వెన్నెముకగా ఉన్నాయి. ప్రయాణికులను చేరవేయడంతో, సుదూరాలకు వస్తువుల తరలింపును సులభతరం చేయడంలో ఇది ఎప్పుడూ కీలక పాత్ర పోషిస్తోంది. ఒక్కసారి మన రైల్వే గనక ఆగితే.. టోటల్ భారత దేశమే స్తంభించిపోతుంది. అంతటి శక్తివంతమైన వ్యవస్థ మన రైల్వే వ్యవస్థ. రైలు అన్నది కేవలం ప్రయాణికులను చేరవేసే యంత్రం కాదు. అది మన దేశం గుండె చప్పుడు. సిగ్నల్ లైట్ల మధ్య, గ్రామాల నుంచి నగరాలకు, సముద్ర తీరాల నుంచి హిమాలయాలకు, ఒక మనసును మరొక మనసుతో కలుపుతూ సాగుతుంది. ప్రయాణీకుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని భారతదేశంలో వివిధ రకాల రైళ్లు నడుస్తాయి. భారతీయ రైల్వే నెట్‌వర్క్ ప్రపంచంలో రెండో అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్. రైల్వేలు ప్రతిరోజూ 13 వేలకు పైగా రైళ్లను నడుపుతున్నాయి. వీటిలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తారు. రైల్వే మంత్రిత్వ శాఖ అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని కూడా ప్రారంభించింది. దీని కింద 1000 కి పైగా రైల్వే స్టేషన్లను హైటెక్‌గా మార్చనున్నారు. అటువంటి పరిస్థితిలో, భారతదేశంలో కూడా ప్రైవేట్ రైళ్లు పరుగులు పెడుతున్నాయి. భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ రైలు భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్.

# పసిడి దిగుమతులు హైజంప్

ధర పెరిగినప్పటికీ మార్చి నెలలో192 శాతం జంప్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: బంగారం దిగుమతులు రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. ఒకవైపు ధరలు ఆకాశాన్ని అంటుతున్నప్పటికీ దిగుమతులు మాత్రం తగ్గడం లేదు. గత నెలలో భారత్‌లోకి 4.47 బిలియన్ డాలర్ల విలువైన పుత్తడి దిగుమతి అయింది. క్రితం ఏడాది ఇదే నెలలో దిగుమతైన దాంతో పోలిస్తే 192 శాతం అధికమని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ పెట్టుబడిదారుల్లో నమ్మకం సడలలేదన్నడానికి ఈ దిగుమతులే నిదర్శణమని పేర్కొంది. అమెరికా-చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడం, బ్యాంకుల నుంచి డిమాండ్ అధికంగా ఉండటం, ధరలు రికార్డు స్థాయిలో పెరిగినప్పటికీ కొనుగోళ్లు తగ్గడం లేదని వెల్లడించింది. ఇదే క్రమంలో గురువారం బంగారం ధర రికార్డు స్థాయి రూ.98,170 పలికిన విషయం తెలిసిందే. అలాగే గడిచిన ఆర్థిక సంవత్సరం(2024-25, ఏప్రిల్ నుంచి మార్చి మధ్యకాలంలో) పసిడి దిగుమతులు ఏడాది ప్రాతిపదికన 27.27 శాతం ఎగబాకి 58 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2023-24లో ఇది 45.54 బిలియన్ డాలర్లు ఉన్నాయి. వెండి దిగుమతులు తగ్గుముఖం పట్టాయి. డాలర్ బలహీనపడటం, వాణిజ్య యుద్ధ భయాలు మరింత ముదురుతుండటం, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల విధింపుతో



అంతర్జాతీయ దేశాలు అనిశ్చిత పరిస్థితికి గురవుతున్న ప్రస్తుత తరుణంలో అతి విలువైన లోహాలు ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. స్విట్జర్లాండ్ నుంచి భారత్ అత్యధికంగా పసిడి దిగుమతి చేసుకుంటున్నది. మొత్తం దిగుమతుల్లో 40 శాతం స్విట్జర్లాండ్ నుంచి వస్తుండగా, యూఏఈ నుంచి 16 శాతం, దక్షిణాఫ్రికా నుంచి 10 శాతం చొప్పున దిగుమతి అవుతున్నాయి. 2023-24లో 795.32 టన్నుల బంగారం దిగుమతి కాగా, 2024-25లో 757.15 టన్నులకు పడిపోయింది.

తగ్గిన వెండి దిగుమతులు

వెండి దిగుమతులు తగ్గుముఖం పట్టాయి. మార్చి నెలలో వెండి దిగుమతులు ఏడాది ప్రాతిపదికన 85.4 శాతం తగ్గి 119.3 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. 2024-25లో వెండి దిగుమతులు 11.24 శాతం తగ్గి 4.82 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. కిలో వెండి ధర రూ.1,400 తగ్గి రూ.98 వేలకు పరిమితమైంది.

బంగారం భారీగా దిగుమతి కావడంతో మళ్లీ వాణిజ్యలోటు రికార్డు స్థాయికి చేరుకున్నది. గత నెలలో వాణిజ్య లోటు 21.54 బిలియన్ డాలర్లుగా నమోదవగా, గడిచిన ఆర్థిక సంవత్సరం మొత్తానికి 282.82 బిలియన్ డాలర్లుగా ఉన్నది.

## 2 వేలకు పైగా యూపీఐ లావాదేవీలపై జీఎస్టీ విధించం




రూ.2 వేల కంటే అధికంగా జరిపే యూపీఐ లావాదేవీలపై జీఎస్టీ విధించే ప్రతిపాదనేది తమ వద్దలేదని ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టంచేసింది. రెండు వేల రూపాయల కంటే అధిక లావాదేవీలపై జీఎస్టీ విధిస్తారని వస్తున్న వార్తను ఖండించిన ఆర్థిక మంత్రిత్వ శాఖ.. ఈ వార్తలు అబద్ధమని, తప్పుదారి పట్టించేది, ఎటువంటి ఆధారం లేనవని తెలిపింది. ప్రసుత్తం ఇలాంటి ప్రతిపాదనేది ప్రభుత్వం వద్ద లేదని ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. యూపీఐ లావాదేవీలు భారీగా పెరుగుతున్నాయని, 2019-20లో రూ.21.3 లక్షల కోట్లుగా ఉన్న లావాదేవీలు..మార్చి 2025 నాటికి రూ.260.56 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ప్రభుత్వం డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు.

## 4 రోజులు.. 26 లక్షల కోట్లు
## స్టాక్ మార్కెట్ల ర్యాలీతో పెరిగిన మదుపరుల సంపద




ప్రతీకార సుంకాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంతోపాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను చొప్పించడంతో దేశీయ ఈక్విటీ మార్కెట్లు కదంతొక్కాయి. గడిచిన నాలుగు సెషన్లలో ఏకంగా దేశీయ ఈక్విటీ మార్కెట్లు ఆరు శాతం వరకు లాభపడ్డాయి. వీటికితోడు ఈ ఏడాది సాధారణ స్థాయి కంటే అధికంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ అంచనా మదుపరుల్లో సెంటిమెంట్‌ను మెరుగుపరిచింది. ద్రవ్యోల్బణం ఆరేండ్ల కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో వచ్చే సమీక్షలో రిజర్వుబ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం కూడా సూచీల్లో జోష్ పెంచింది. ఫలితంగా గత నాలుగు సెషన్లలో బీఎస్ఈ సెన్సెక్స్ 4,706.05 పాయింట్లు లేదా 6.37 శాతం లాభపడగా, నిఫ్టీ 1,452.5 పాయింట్లు లేదా 6.48 శాతం చొప్పున ఎగబాకాయి. దీంతో మదుపరుల సంపద రూ.25.77 లక్షల కోట్లు ఎగబాకి రూ.4,19,60,046.14 కోట్ల(4.90 ట్రిలియన్ డాలర్లు)కి చేరుకున్నది. గత మూడు సెషన్లలో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు దేశీయ ఈక్విటీ మార్కెట్లలో బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం స్టాక్ మార్కెట్లు సెలవుపాటించాయి.

## బొగ్గుపై రూ.20 సెస్ వసూలు
## 'కోల్‌మైన్స్ పెన్షన్' స్కీమ్ కోసం సింగరేణి

కోల్‌మైన్స్ పెన్షన్ పథకం అమలు కోసం టన్ను బొగ్గుపై సెస్ రూపంలో రూ. 20 వసూలు చేయాలని సింగరేణి నిర్ణయించింది. సంస్థ ద్వారా విక్రయించే బొగ్గుపై సెస్ వసూలు చేసి కోల్‌మైన్స్ పెన్షన్ స్కీమ్‌లో జమచేయాలని శుక్రవారం జారీచేసిన సర్క్యులర్ పేర్కొంది. కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం కింద ఇప్పటికే రూ.727 కోట్లకు పైగా నిధులుంటే డీహెచ్ఎఫ్ఎల్‌లో కోలిండియా పెట్టుబడి పెట్టింది. కానీ ఈ మొత్తం వెనక్కి తీసుకోలేదు. దాదాపు ఆ నిధులన్నీ దుర్వినియోగమైనట్టే. ఈ పరిస్థితుల్లో పెన్షన్ స్కీమ్‌ను కొనసాగించలేని కోలిండియా తరచూ హెచ్చరిస్తున్నది. 1998 కోల్‌మైన్స్ పెన్షన్ పథకం స్థిరపరిచేందుకు టన్ను బొగ్గుపై రూ. 20 సెస్‌గా వసూలు చేసి, పెన్షన్ పథకానికి జమచేయాలని కోలిండియా ఇటీవలే ఆదేశాలిచ్చింది.

## వచ్చేస్తున్నాయి.. సరికొత్త స్మార్ట్‌ఫోన్‌లు

ప్రస్తుతం ఏప్రిల్ నెల ప్రారంభంలో ఉన్నాం. ఈ నెలలో అనేక స్మార్ట్ ఫోన్లు లాంచ్ కానున్నాయి. ఎంట్రీ లెవల్, మిడ్ రేంజ్ స్మార్ట్‌ఫోన్లతో సహా వివిధ రేంజ్ ధరల్లో శాంసంగ్, ఐక్యూ, వివో, రియల్‌మీ వంటి బ్రాండ్ల నుంచి అద్భుత ఫీచర్లతో సరికొత్త ఫోన్లు విడుదలకు సిద్ధమయ్యాయి. ఆయా ఫోన్‌లకు సంబంధించిన ఫీచర్లు ఇప్పటికే వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ఏప్రిల్ నెలలో లాంచ్ అవుతున్న కొన్ని స్మార్ట్‌ఫోన్లు.. వాటి ఫీచర్ల గురించి మీ కోసం ఇక్కడ అందిస్తున్నాం.

# హీరోయిన్ బేబీ బంప్.. ఇక్కడే ట్విస్ట్



అప్పుడెప్పుడో వచ్చిన 'బద్రి' సినిమా గుర్తుందా? అందులో హీరోయిన్ గా చేసిన అమీషా పటేల్.. తర్వాత తెలుగులో పెద్దగా నటించలేదు. పూర్తిగా బాలీవుడ్ కి షిఫ్ట్ అయిపోయింది. ఇప్పుడు చాలావరకు అవకాశాలు తగ్గిపోయాయి. అలాంటిది ఇప్పుడు ఈమెపై ప్రెగ్నెన్సీ రూమర్స్ వస్తున్నాయి. కానీ ఇక్కడ చిన్న మెలిక ఉంది.49 ఏళ్ల అమీషా పటేల్ చివరగా గతేడాది 'తౌబా తేరా చల్వా' సినిమాలో కనిపించింది. అంతకు ముందు గదర్ 2 చిత్రంతో హిట్ అందుకుంది. మూవీస్ పెద్దగా చేయనప్పటికీ ఇన్ స్టాలో మాత్రం ఎప్పుడూ గ్లామరస్ ఫొటోలు పోస్ట్ చేస్తూ ఉంటుంది. అలాంటిది రీసెంట్ గా గ్రీన్ కలర్ బికినీతో ఫొటో పోస్ట్ చేసింది. ఇందులో ఈమె పొట్ట కాస్త ఎత్తుగా ఉండటంతో అమీషా పటేల్ ప్రెగ్నెన్సీతో ఉందా అని మాట్లాడుకుంటున్నారు. ఇప్పటివరకు పెళ్లి చేసుకోకుండా ఉండిపోయిన ఈమె.. ప్రస్తుతం ఎవరితోనైనా రిలేషన్ లో ఉందా అని అనుకుంటున్నారు. అయితే ఇదంతా కూడా పబ్లిసిటీ స్టంట్ ఏమో అనిపిస్తుంది. ఎందుకంటే ఈ ఫొటో పోస్ట్ చేయడానికి ముందు కూడా కొన్ని ఫొటోలు, వీడియోలు పోస్ట్ చేసింది. అందులో లేని బేబీ బంప్.. బికినీ ఫొటోలో కనిపించడం చూస్తుంటే సోషల్ మీడియాలో తన గురించి మాట్లాడుకోవాలని అమీషా చేసిన పనిలా అనిపిస్తుంది. మరి నిజమేంటనేది ఆమె చెబితే తప్ప తెలియదు.




## ఆ డైరెక్టర్‌తో తిరుమలకు సమంత.. మరోసారి మొదలైన చర్చ!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న సమంత.. ప్రస్తుతం నిర్మాతగా అభిమానుల ముందుకు రానుంది. ఆమె నిర్మించిన తాజా చిత్రం శుభం త్వరలోనే ప్రేక్షకులను అలరించనుంది. ఈ సినిమాలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియా కొంతం ప్రధాన పాత్రల్లో నటించారు. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సమంత సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌లో నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 9న విడుదల కానుంది.ఇక సినిమాల సంగతి పక్కనపెడితే గత కొద్ది కాలంగా వ్యక్తిగత విషయాలతోనే వార్తల్లో నిలుస్తోంది. సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ తర్వాత.. సమంతపై పెద్దఎత్తున రూమర్స్ వినిపిస్తున్నాయి. ఆ సిరీస్ డైరెక్టర్లలో ఒకరైన రాజ్ నిడిమోరుతో సామ్ డేటింగ్‌లో ఉందంటూ చాలాసార్లు కథనాలొచ్చాయి. ఇటీవల పికిల్ బాల్ లీగ్‌లోనూ వీరిద్దరూ జంటగా కనిపించారు. ఆ తర్వాత కోలీవుడ్‌లో బీహైండ్‌వుడ్స్ అవార్డ్స్ ఫంక్షన్‌లో రాజ్ నిడిమోరు, సమంత సందడి చేశారు. కొంతకాలంగా ఈవెంట్స్‌లో కనిపించడంతో ఆ రూమర్స్‌కు మరింత బలం చేకూరింది. ఈ నేపథ్యంలో ఈ జంట త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారని టాక్ కూడా వినిపిస్తోంది. ఈ వార్తల నేపథ్యంలో సమంత, రాజ్ నిడిమోరు రిలేషన్‌షిప్ మరోసారి తెరపైకి వచ్చింది. వీరిద్దరు కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం సమంత, రాజ్ నిడిమోరు సంప్రదాయ దుస్తుల్లో తిరుమల వెంకటేశ్వరస్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు నెట్టింట వైరలయ్యాయి. దీంతో మరోసారి వీరిద్దరి డేటింగ్‌పై చర్చ మొదలైంది. అయితే ఈ రూమర్స్‌పై ఇప్పటి వరకు సమంత, రాజ్ ఒక్కసారి కూడా స్పందించలేదు.

డబ్బు.. స్టార్‌డమ్ కంటే

## అదే ముఖ్యం!



ప్రేక్షకులకు వినోదం పంచడానికి ఎన్నో ప్రయోగాత్మక పాత్రల్లో నటించే ఎందరో అగ్ర హీరోల తెర వెనక విషాదాల గురించి తక్కువ మందికి తెలుసు. ప్రముఖ హిందీ హీరో షారుక్‌ఖాన్ జీవితంలోనూ ఇలాంటి విషాదమే ఉంది. త్వరలో 'కింగ్' సినిమాతో తెరపైకి రాబోతున్న ఆయన.. తన జీవితంలో జరిగిన ఓ సంఘటన గురించి ఓ సందర్భంలో అభిమానులతో పంచుకున్నారు. "నా తల్లిదండ్రుల మరణం నా సోదరిపై తీవ్ర ప్రభావం చూపింది. నాకింకా గుర్తుంది.. ఆ రోజు నా తండ్రి మృతదేహం ముందు నిలబడి ఆమె కనీసం ఏడ్వలేదు. దాదాపు రెండేళ్ల వరకూ ఆమె ఆ పరిస్థితి నుంచి బయటికి రాలేకపోయింది. అందుకే నేను తనలా డిప్రెషన్‌కు గురికాకుండా ఉండటానికి సినిమాల్లో బిజీ అవుతూ ఉంటా. అందుకే జీవితంలో డబ్బు, స్టార్‌డమ్ కంటే ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉండడమే ముఖ్యం" అని చెప్పుకొచ్చారు.

## అలాంటి పాత్రలు చేయడం కంటే ఆంటీగా నటించడం ఉత్తమం: నటికి సిమ్రన్ కౌంటర్



చెన్నై: ఏదో అలా వచ్చాం.. ఇలా వెళ్లిపోయామనే సీన్స్ కోసం స్క్రీన్‌పై కనిపించడం కంటే ఆంటీ లేదా అమ్మ పాత్రల్లో నటించడం ఎంతో ఉత్తమమన్నారు నటి సిమ్రన్. ఈ మేరకు తాజాగా ఓ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న ఆమె స్టేజ్‌పై మాట్లాడుతూ తన తోటినటి వ్యాఖ్యలు గుర్తు చేసుకున్నారు. ఇటీవల తాను ఆ నటికి సందేశం పంపానని.. ఆమె అన్న మాటలు తనని ఎంతో బాధించాయని పేర్కొన్నారు. అంతేకాకుండా అవార్డుల కార్యక్రమం వేదికగా ఆ నటి మాటలకు కౌంటర్ ఇచ్చారు. "కొన్నిరోజుల క్రితం నాకు బాగా తెలిసిన తోటి నటికి సందేశం పంపించాను. ఆమె నటించిన ఓ సినిమాని ఉద్దేశించి అందులో రాసుకొచ్చాను. ఆ సినిమాలో ఆమె పాత్ర చాలా బాగుందని.. ఆ రోల్ చూసి ఆశ్చర్యపోయానని మెసేజ్ పంపా. దానికి ఆమె వెంటనే స్పందించింది. ఆంటీ రోల్స్‌లో నటించడం కంటే ఇది ఎంతో ఉత్తమం అంటూ రిప్లై ఇచ్చింది. నిజం చెప్పాలంటే ఆమె పంపిన మెసేజ్ నన్ను ఒకింత షాక్‌కు గురి చేసింది. ఆమె ఎంతో చులకనగా మాట్లాడినట్లు అనిపించింది. ఈ వేదికగా ఆమెకు నేను చెప్పేది ఒక్కటే. పనికిమాలిన డబ్బా రోల్స్‌లో నటించడం కంటే ఆంటీ లేదా అమ్మ పాత్రలు పోషించడం ఎంతో ఉత్తమం. ఏ వర్క్ చేసినా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి. మనపై మనం నమ్మకం ఉంచినప్పుడే వర్క్ కూడా అనుకున్న విధంగా పూర్తి చేయగలుగుతాం. దేనిని చులకనగా చూడకూడదు" అని ఆమె హితవు పలికారు. దక్షిణాది సినీ ప్రియులకు సిమ్రన్ సుపరిచితురాలు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడలో ఆమె ఎన్నో చిత్రాల్లో యాక్ట్ చేశారు.



## ముద్దిస్తావా అన్నాడు..

### లోకల్ ట్రైన్‌లో ఆ వ్యక్తి ప్రవర్తనతో భయపడ్డా: మాళవికా మోహనన్

హీరోయిన్స్ ఏ విధంగా ఉండాలనే విషయంలో ప్రతి ఇండస్ట్రీకి కొన్ని ప్రమాణాలు ఉన్నాయని.. అన్ని చోట్లా అవి ఒకేలా ఉండవని నటి మాళవికా మోహనన్ తెలిపారు. దక్షిణాదిలో హీరోయిన్‌గా కనిపించాలంటే అమ్మాయి మరీ సన్నగా ఉండకూడదని ఆమె అన్నారు. ఈ మేరకు శరీరాకృతి విషయంలో తాను ఎదుర్కొన్న సవాళ్లను ఆమె వెల్లడించారు. ఒకానొక సమయంలో పలు విమర్శలు వచ్చాయని.. అవి తనని ఎంతో బాధించాయన్నారు. అనంతరం ఆమె తనకు ఎదురైన ఒక చేదు అనుభవాన్ని వివరించారు. లోకల్ ట్రైన్‌లో ప్రయాణిస్తున్న సమయంలో ఒక వ్యక్తి తనతో ఇబ్బందికరంగా ప్రవర్తించాడని తెలిపారు. "ముంబయిలో ఓరోజు రాత్రి నా స్నేహితులతో కలిసి లోకల్ ట్రైన్‌లో ప్రయాణించా. ఆ కంపార్ట్‌మెంట్‌లో మేము కాకుండా మరెవరూ లేరు. ఆ సమయంలో ఒక వ్యక్తి అందులోకి వచ్చేందుకు ప్రయత్నించాడు. కంపార్ట్‌మెంట్ వద్ద ఉన్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడు. అతడి ప్రవర్తనతో మేమంతా భయపడ్డాం. ఏం చేయాలో అర్థం కాలేదు. సుమారు 10 నిమిషాల తర్వాత వేరే స్టేషన్ రాగానే కొంతమంది ప్రయాణికులు మాకు తోడయ్యారు. మేము ఊపిరి పీల్చుకున్నాం" అని మాళవికా మోహనన్ తెలిపారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.